VISALAANDHRA Phone 6376

ఉదయం

Regd. No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 17, సంచిక 23 | విజయవాడ 4—5—1967 గురువారం | 6 పేజీలు 12 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు. 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు. 12-75
6 నెలలకు	రు. 22-00	...	రు. 25-50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

హైద్రాబాద్‌లో రెండు ఇండ్లపై పోలీసుల దాడి

మందుగుండు సామగ్రి స్వాధీనం

హైద్రాబాద్, మే 3

హైద్రాబాద్‌లో బార్మినార్ సమీపంలో రెండు ఇండ్లపై నగర పోలీసులు గత రాత్రి దాడిచేసి రెండు రివాల్వర్లు, ఒక తుపాకీ, కొంత మందుగుండు సామగ్రి పట్టుకొన్నారు.

వియత్నాంలో అమెరికా యుద్ధ నేరాలపై విచారణ ప్రారంభం

స్టాక్‌హోంలో ప్రపంచ ప్రసిద్ధ బ్రిటిష్ తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ యేర్పరచిన ట్రిబ్యునల్ చే

అమెరికా మరింత మారణహోమానికి సిద్ధపడుతున్నదని హెచ్చరిక

స్టాక్‌హోమ్, మే 2

బ్రిటిష్ తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ ఏర్పాటుచేసిన వియత్నాం యుద్ధనేరాల ట్రిబ్యునల్ యీ రోజు నుండి యిక్కడ పని ప్రారంభించింది.

ట్రిబ్యునల్ పనికి బెర్ట్రాండ్ రస్సెల్ ప్రారంభోత్సవం జరుపుతూ, "నికృష్టమైన అమెరికా సైనిక యంత్రాంగం" వియత్నాంలో ఎసలేని నేరాలు చేస్తున్నదని విమర్శించారు.

95 ఏండ్ల వృద్ధ తత్వవేత్త ట్రిబ్యునల్ సమావేశానికి అనారోగ్యంవల్ల హాజరుకాలేక పోయారు.

ప్రారంభోపన్యాసాన్ని టేప్ రికార్డుచేసి పంపించారు.

"అమెరికా ప్రభుత్వ అహంకారపూరిత పాశవిక తత్వానికి మానవ ప్రపంచం గురి అవుతున్నదని" ఆయన అన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు:

"అమెరికాలో పెత్తనం చేస్తున్న నికృష్ట సైనిక యంత్రాంగం, యింకా పెద్దఎత్తున వినాశ కార్యక్రమానికి సన్నద్ధమవుతున్నది.

దక్షిణ వియత్నాంలోని తమ సైన్యాలు పొందుతున్న పరాజయాలవల్ల అవమానం పాలవుతూ, క్రోధం, కక్ష, నిచ్చిలచేతతో, మానవ మారణహోమానికి సన్నద్ధమవుతున్నది. తన లక్ష్యం గురించి గొప్పలు చెప్పుకొంటున్నది. యథార్థానికి వియత్నాంలో అమెరికా లక్ష్యం దుర్మార్గమైనది.

"రస్సెల్ ప్రసంగం విన్ని పరిశీలకులు, అమెరికాపై ఆయన చేసిన విమర్శ తీవ్రతకు ఆశ్చర్యం చెందారు. స్వీడన్ పోలీసులు జోక్యం చేసుకొని ట్రిబ్యునల్ పని జరగకుండా అటంకాలు కల్పిస్తారేమోనని అనుమానాలను పరిశీలకులు వ్యక్తంచేస్తున్నారని" రాయిటర్ విలేకరి వ్రాస్తున్నారు.

రస్సెల్ ప్రసంగంలో యింకా యిలా అన్నారు:

"అమెరికా దర్యాప్తు నిర్లేఖకమయినది. వియత్నాంలో అమెరికా సాటిలేని పాశవిక నేరాలు, ప్రతిరోజు చేస్తున్నట్లు ట్రిబ్యునల్ ముందు కావలసినంత సమాచారం, సాక్ష్యాధారాలు వున్నాయి.

క్షణ క్షణానికి, వియత్నాం ప్రజలపై పాశవిక హత్యాకాండ తీవ్రతరం చేయబడుతోంది. యథార్థాన్ని బయటపెట్టేందుకుమేము పరిశోధన జరుపుతూ నేరనిర్ధారణకు సమాచారాన్ని పదిలపర్చుతాం.

ప్రజా ప్రతిఘటన వృద్ధికి అత్మైత న్యాయాన్ని రేకెత్తిస్తాం. ఇది మా లక్ష్యం. మా నిజాయితీకి, ప్రతిష్టకి, గౌరవానికిది అగ్నిపరీక్ష.

నేపాం బాంబుల మాదిరిగా అమెరికా అబద్ధాల బాంబుల్ని ప్రయోగిస్తున్నది.

"పారిస్‌లో ట్రిబ్యునల్ విచారణ జరగకుండా ఫ్రెంచి ప్రభుత్వం ఆటంకపర్చి, తన నిజస్వరూపాన్ని బహిర్గత మొనర్చుకొన్నది. పెన్నిముకలేని పిరికి ప్రభుత్వంగా, ఫ్రెంచి ప్రభుత్వం ప్రపంచ ప్రజలముందు ప్రత్యక్షమయ్యింది."

"ట్రిబ్యునల్‌పని తిరుగులేని విధంగానూ, సమగ్రంగానూ వుంటుందని" ట్రిబ్యునల్ ఐలం దానిపైననే ఆధారపడి వుంటుందని రస్సెల్ స్పష్టం చేశారు.

బోలెండ్‌లో హిట్లర్ పాసిస్టు మూకల అత్యాచారాలను ఖండించిన వారు అదే దృష్టితో వియత్నాంలో అమెరికా అత్యాచారాలను ఖండించాలని కోరారు.

యూరప్‌లో హిట్లర్ ఏమి చేశాడో? అదే పనిని అమెరికా వియత్నాంలో చేస్తున్నదని అన్నారు.

మద్రాసు ఆదర్శం

ధాన్య సేకరణ పూర్తి

తిరుచునాపల్లి, మే 2

మద్రాసు రాష్ట్రంలో డి. ఎమ్. కె ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి ఇంతవరకు 4,10,000 టన్నుల ఆహార ధాన్యాన్ని రాష్ట్రప్రభుత్వం సేకరించినదని రాష్ట్ర ఆహార మంత్రి శ్రీ పతయ్ జగన్ నేడిక్కడ జిల్లా వ్యాజ్య మండలి సమావేశంలో ప్రసంగిస్తూ వెల్లడించారు.

మొత్తం 50 లక్షల టన్నుల ఆహార ధాన్యాన్ని సేకరించాలని మద్రాసు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొన్నదని ఆయన వివరించారు.

కేరళలో గడ్డు పరిస్థితి

బియ్యం నిల్వలు ఖాళీ

తిరువనంతపురం, మే 2

కేరళలో బియ్యం పరిస్థితి చాలా గడ్డుగా వున్నదని ఆహారవర్గాలవారు వెల్లడిస్తున్నారు.

రాష్ట్రప్రభుత్వంవద్ద నిల్వలు లేకపోవటం వల్ల క్విలన్, త్రిచూర్, కోజికోడ్, కన్నూర్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో 14 వారంలో ప్రజలకు ప్రభుత్వం రేషను సరఫరాచేయలేకపోయింది.

ఆంధ్ర నుంచి బియ్యం సరఫరాను త్వరితం చేయించడానికి కేరళ రాష్ట్ర సివిల్ సప్లయిస్ కమిషనర్ హుటాహుటిన హైదరాబాద్ వెళ్ళారు.

భారత — బల్గేరియాలమధ్య

శాస్త్ర - సాంకేతిక సహకార ఒప్పందం

ఢిల్లీలో సంతకాలు: భారత ప్రధానికి బల్గేరియా ఆహ్వానం

న్యూఢిల్లీ, మే 3

బల్గేరియా ప్రజా రిపబ్లిక్‌కూ, భారతదేశానికీ మధ్య శాస్త్ర, సాంకేతిక వ్యవహారాల్లో పరస్పర సహకారానికోసం ఉద్దేశించిన ఒక ఒప్పందం మీద నిన్న యిక్కడ సంతకాలు జరిగాయి.

ఈ ఒప్పందాన్ని అనుసరించి రెండు దేశాల మధ్య విజ్ఞాన శాస్త్రవేత్తలనూ, విషయరంగాలలో పరిశోధనలు చేసే నిపుణులనూ పరస్పరం మార్చిడి చేసుకోవడం జరుగుతుంది.

భారతదేశం తరఫున శాస్త్ర సాంకేతిక వ్యవహారాల పరిశ్రమలకు సంబంధించిన పరిశోధనల సంచాలకుడైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆత్మారామ్, బల్గేరియా వాణిజ్యశాఖ ప్రథమ డిప్యూటీ మంత్రి ఓగినాన్ తిహోమిరోవ్ యీ ఒప్పందం మీద సంతకాలు చేశారు.

ప్రధానికి బల్గేరియా ప్రభుత్వ ఆహ్వానం

న్యూఢిల్లీ, మే 3

బల్గేరియా ప్రభుత్వం భారత ప్రధాని శ్రీమతి గాంధీకి, ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్‌కి సావకాశం చూచుకొని తమ దేశాన్ని సందర్శించవలసిందిగా ఆహ్వానించింది.

బల్గేరియా ఉపప్రధాని ఢిల్లీలో యీ ఆహ్వానాన్ని అందజేశారు.

ప్రధాని ఈ ఆహ్వానాన్ని ఆమోదించారు

పులిట్జర్ అవార్డు బహూకరణలో మోసం

హనోయ్ వాస్తవ ఘటనలు రిపోర్టు చేసినందుకు శాలిస్‌బరీకి నిరాకరణ

న్యూయార్క్, మే 2

తమ యుద్ధోన్మాద విధానాలను, యుద్ధోన్మాదుల ఒత్తిడికి బలపరచుకోవాలనే పట్టుదలతో అమెరికా అధ్యక్షుడు జాన్‌సన్ వియత్నాంలో యుద్ధాన్ని బలవంతవలసిందిగా అమెరికా పత్రికలపై ఒత్తిడి తీసుకురావడానికి ఒక సాధనంగా సుప్రసిద్ధ పాత్రికేయులకు ప్రతి సంవత్సరం యిచ్చే పులిట్జర్ అవార్డులను, వినియోగించుకోవాలని ప్రయత్నించారు.

న్యూయార్క్ టైమ్సు హనోయ్ నుండి డేవిడ్‌సాలిస్‌బరీ యీ సంవత్సరం పులిట్జర్ అవార్డు యివ్వబడుతుందని ఆశించారు. కాని ఇండోనేషియా నుండి క్రిషియన్ పైన్సు మానిటర్‌కి జాన్ హ్యాన్సన్ పంపిన రిపోర్టుకి ఆ అవార్డు అభించింది. అవార్డు స్థానంలో పులిట్జర్ బహుమతి సెయిగాను లాయిడ్‌స్పాట్‌కి చెందిన జోసెఫ్ పులిట్జర్‌పై అన్యాయాన్ని బయట పెట్టారు. ప్రచురణ కర్తలకు, సంపాదకులకు ప్రాతినిధ్యం వహించే వలహా దాన్లకు, పాత్రికేయుల తరఫు న్యాయనిర్ణేతలు తమ నివేదిక చేస్తారు. సలుగురు న్యాయనిర్ణేతలలోను ముగ్గురు అవార్డును శాలిస్‌బరికి యివ్వవలసిందిగా సిఫారసు చేశారు. దీని మీద ఎంతో తర్జనభర్జన జరిగిన తర్వాత, ప్రచురణ కర్తలు,సంపాదకుల బహుమతి జాన్‌సన్ వియత్నాం విధానానికి అనుకూలంగా వోటు చేయటానికి నిరాకరించారు, పరిణామంగానే శాలిస్‌బరికి అవార్డు యివ్వకుండా, హ్యాన్సన్‌కి యిచ్చారు.

వియత్నాంపై అమెరికా జరిపిన బాంబు దాడులలో జరిగిన పెచ్చరిల్లిన ఘోరాలను పత్రికలలో శాలిస్‌బరీ తన రిపోర్టులలో బయటపెట్టాడు, అందువల్లనే అమెరికా కేబినెట్ సభ్యులు నిరసనప్రకటనలు చేసినా, సైనికప్రాంతాలపైన బాంబులు జరిపినట్లు అంగీకరించవలసివచ్చింది. ఎక్కడ

విశాలాంధ్ర

రాష్ట్రపతి ఎన్నిక

మే 6 వ తేదీన జరిగే రాష్ట్రపతి ఎన్నికకు అత్యంత ప్రాముఖ్యత వుంది కాంగ్రెసుపార్టీ అభ్యర్థి జకీర్‌హుస్సేన్‌కు, ప్రతిపక్షాలన్నిటి అభ్యర్థి కోకా సుబ్బారావుకు మధ్య తీవ్రపోటీ జరుగబోతున్నది.

జకీర్ హుస్సేన్ జాతీయ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ప్రముఖులు ఉపరాష్ట్రపతిగా వ్యవహరించిన పెద్ద

కోకా సుబ్బారావు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయాధిపతిగా పనిచేసిన ప్రముఖులు. ప్రజాస్వామ్యవాదిగా ప్రఖ్యాతి పొందిన మేధావి

కాని ప్రస్తుతం జరుగుతున్న రాష్ట్రపతి ఎన్నికను కేవలం ఇద్దరు ప్రముఖ వ్యక్తులమధ్య పోటీగా భావించడానికి వీల్లేదు

ఇరవై సంవత్సరాలుగా కేంద్రంలోనూ రాష్ట్రాలలోనూ కాంగ్రెసు పార్టీయే ఏక ఛత్రాధిపత్యం వహించుతూ వచ్చింది. నాల్గవ జనరల్ ఎన్నికల్లోనే అధిక ధరలకు, అవినీతికి పేరుమోసిన కాంగ్రెసుపార్టీ ఘోర పరాజయం పొందింది మొత్తం భారతదేశ జనాభాలో మెజారిటీ ప్రజలు నివసించే ప్రాంతాలలో మెజారిటీని కోల్పోయింది ఎనిమిది రాష్ట్రాలలో కాంగ్రెసేతర మంత్రివర్గాలు ఏర్పడ్డాయి మొట్ట మొదటిసారి కాంగ్రెసు పార్టీ గుత్తాధికారం బ్రద్దలయింది.

కాని కాంగ్రెసు నాయకమ్మన్యులు ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పును ఆమోదించగల హుందాతనం ప్రదర్శించలేక పోయారు. రాజస్థాన్‌లో దొడ్డిదారిని కాంగ్రెస్ మంత్రివర్గాన్ని గద్దె ఎక్కించేందుకు పడిన తాపత్రయమే అందుకు ప్రత్యక్ష నిదర్శనం.

పార్లమెంటు లోక్‌సభ స్పీకరు పదవికి ఎన్నిక సందర్భంలో ప్రతిపక్షాలు ఏకగ్రీవంగా అభ్యర్థిని సూచించితే, కాంగ్రెసుపార్టీ ఆమోదించుతుందనే ప్రతిపాదనను ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీయే ముందు చేసింది కాని తీరా ప్రతిపక్షాలన్నీ కలసి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారిని ఎంచుకుంటే వాగ్దానభంగం చేసింది డిప్యూటీ స్పీకర్ ఎన్నిక విషయంలో కూడ ఇదే రకపు తంతు జరిగింది ఏదో విధంగా తమపార్టీ అభ్యర్థులనే పై రెండు పదవులకు కాంగ్రెసునాయకత్వంనెగ్గించుకున్నది.

ఈ సంఘటనలు యాదృచ్ఛికమైనవికావు కాంగ్రెసు నాయకమ్మన్యులు ఏదో విధంగా కీలక పదవు లన్నిటిలోనూ తమ పార్టీ వారే పుండితీరాలనే మూర్ఖపు పట్టుదలను ప్రదర్శించుతున్నారు. ఎన్నికల్లో తేటతెల్లమైన ప్రజాభిప్రాయాన్ని ఖాతరుచేయ నిరాకరించుతున్నారు

ప్రజాస్వామ్య పక్షాలన్నిటితోడ్పాటుతో భారతదేశ భవిష్యత్తును రూపొందించుకోవాలనీ, రాజకీయ స్వాతంత్ర్యాన్ని ఆర్థిక పునాదిని బలపరచుకోవాలనే సమగ్రదృష్టి కాంగ్రెసు నాయకత్వానికి లోపించింది. ప్రభుత్వ యంత్రాంగంలో పేరుకుపోయిన అవినీతిని తొలగించేందుకు, అధిక ధరలతో కరువుకాటకాలతో బాధపడుతున్న ప్రజలకు తక్షణం సహాయం అందజేసేందుకు ప్రజాస్వామ్య పక్షాలన్నిటి సహకారం అవసరమనే ఇంగితజ్ఞానం వారిలో మృగ్యమయింది

అదే సంకుచిత దృష్టిని రాష్ట్రపతి ఎన్నికసందర్భంలో కాంగ్రెసు పార్టీ తిరిగి ప్రదర్శించింది. అన్ని పక్షాలకు ఆమోద యోగ్యమయిన వారినే రాష్ట్రపతిగా ఎంచుకుందామనే వాగ్దానాన్ని భగ్నంచేసిన గౌరవం ఈసారికూడ ప్రధాని ఇందిరాగాంధీకే దక్కింది

ప్రతిపక్షాలన్నీ కలసి ఏకగ్రీవంగా సూచించిన శ్రీ కోకా సుబ్బారావు అభ్యర్థిత్వానికి పోటీగా కాంగ్రెసుపార్టీ అభ్యర్థిని ప్రకటించింది అలాగే ఉపరాష్ట్రపతి పదవికి కూడ పోటీపెట్టింది. చివరి దశలో జరిగిన రాజీ ప్రయత్నాలను కూడ కాంగ్రెసు నాయకత్వమే తృణీకరించింది

ఇలా ప్రతిపార్టీ ప్రతిపక్షాలతో సంప్రదింపులు ప్రారంభించడం చివరకు తమ పార్టీవారికే ఉన్నత పదవులన్నిటినీ దక్కించుకోవాలని కాంగ్రెసు నాయకత్వం తాపత్రయ పడటం ఎందుకు జరుగుతోంది ?

అధికార పదవులు ప్రజాసేవ చేసేందుకనే దృష్టి కాంగ్రెసు పెద్దలకులేదు ప్రజలపై పెత్తనం చెలాయించడమే వారి ధ్యేయం. అందు చేతనే ఉన్నత పదవులన్నీ కాంగ్రెసుపార్టీ గుత్త సొమ్మనే అహంకారం వారినివెన్నాడుతోంది

కాంగ్రెసు నాయకమ్మన్యుల ఈ దురహంకార మనస్తత్వాన్ని ఓడించవలసిన కర్తవ్యం ప్రజాస్వామ్యవాదు లందరిపైన వుంది రాష్ట్రపతి ఎన్నిక అలాంటి సదవకాశాన్ని ప్రజాస్వామ్య వాదులందరికీ ఇస్తున్నది

అంతేకాదు ప్రస్తుతం ఎనిమిది రాష్ట్రాలలో కాంగ్రెసేతర మంత్రివర్గాలు అధికారంలో వున్నాయి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రాలకు మధ్య విభేదాలు సహజంగానే తలయెత్తుతాయి భారత రాజ్యాంగం యొక్క ఫెడరల్ విధానానికి నిజమైన అగ్నిపరీక్ష రాబోతున్నది ఇలాంటి సమయంలో కేంద్రప్రభుత్వాధికారంలో వున్న కాంగ్రెసుపార్టీ నిరంకుశంగా వ్యవహరించితే, రాష్ట్ర మంత్రివర్గాల ప్రజాభ్యుదయ కృషికి అడ్డుపడితే, ఆ తప్పులను వేలెత్తి చూపగలవారు రాష్ట్రపతిగా వుండటం అవసరం.

కాంగ్రెసుపార్టీ అభ్యర్థిగా వున్న జకీర్ హుసేన్ కేవలం ఆ పార్టీ ఆదేశాలకే తలవొంచే ప్రమాదం వుంది ప్రతిపక్షాలన్నిటి అభ్యర్థిగావున్న శ్రీకోకా సుబ్బారావు పక్షపాత రహితంగా వ్యవహరించేందుకు, కాంగ్రెసేతర మంత్రివర్గాలకు అన్యాయం జరుగకుండా చూసేందుకు అవకాశముంది

అందుచేత వివిధరాష్ట్రాలలోని అసెంబ్లీ సభ్యులు, పార్లమెంటు ఉభయసభల సభ్యులు రాష్ట్రపతి ఎన్నికలో తమ విధ్యుక్తధర్మాన్ని నిర్వర్తించగలరని ఆశించుతున్నాం. రాష్ట్ర స్వపరిపాలనను ఫెడరల్ విధానాన్ని బలపరచేందుకు, ఎన్నికల్లో ప్రజల తీర్పును ఖాతరుచేయని కాంగ్రెసు నాయకత్వానికి గుణపాఠం నేర్పేందుకు తోడ్పాటుతో భారతదేశ భవిష్యత్తును రూపొందించుకోవాలనీ, రాజకీయ స్వాతంత్ర్యాన్ని ఆర్థిక పునాదిని బలపరచుకోవాలనే సమగ్రదృష్టి కాంగ్రెసు నాయకత్వానికి లోపించింది. ప్రభుత్వ యంత్రాంగంలో పేరుకుపోయిన అవినీతిని తొలగించేందుకు, అధిక ధరలతో కరువుకాటకాలతో బాధపడుతున్న ప్రజలకు తక్షణం సహాయం అందజేసేందుకు ప్రజాస్వామ్య పక్షాలన్నిటి సహకారం అవసరమనే ఇంగితజ్ఞానం వారిలో మృగ్యమయింది

అదే సంకుచిత దృష్టిని రాష్ట్రపతి ఎన్నికసందర్భంలో కాంగ్రెసు పార్టీ తిరిగి ప్రదర్శించింది. అన్ని పక్షాలతోడ్పాటుతో రాష్ట్రపతి ఎన్నికను ఏకగ్రీవంగా జరుపుకోవాలనే ఆదర్శాన్ని కాంగ్రెసు నాయకత్వం తుంగలోకి తొక్కివేసింది. ఆ పక్షాలతో సంప్రదింపులు జరిపి ఏకగ్రీవ అభ్యర్థిని నిర్ణయించే బాధ్యతను కాంగ్రెసు నాయకత్వం తీసుకోలేదు. ఆ పక్షాలతో సంప్రదించ

ఉపరాష్ట్రపతి స్వదేశాగమనం

ఢిల్లీ విమానాశ్రయంలో పలువురి స్వాగతం

న్యూఢిల్లీ, మే 3

అమెరికా పర్యటన ముగించుకున్న భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ యీరోజు ఉదయం బొంబాయి మీదుగా ఢిల్లీకి తిరిగి వచ్చారు.

కేంద్ర మంత్రులు డాక్టరు కె. యల్. రావు, డాక్టరు నందా, రాజ్యసభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి వైలెట్ ఆల్వా, మురి కొండరు పార్లమెంటు సభ్యులు డాక్టరు జాకీర్ హుసేన్‌కు పాలం విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

రేడియో

శుక్రవారం — మే 5
శక 1888 ★ వైశాఖ 15

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. సుప్రభాతం-ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 అం. వార్తలు; 6.45 సూక్తిముక్తావళి; 6.50 బజారు దరలు; 6.55 విరామ సంగీతం; 7.00 తె. వా; 7.15 గాంధీ మార్గము; 7.40 వి. బి కవితధార; 8.00 అం. వా; 8.15 హిం. వా; 8.30 హైదరాబాద్ వలె; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కా. కార్యక్రమం; 1.00 వనితావాణి; 1.30 అం వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం; 6.00 అం. వా; 6.05 ప్రాం. వా; 6.15 వాద్య బృందం; 6.25 ముఖ్య ప్రకటనలు; విరామ సంగీతం; 6.30 వంటవీనులు; 7.00 తె. వా; 7.15 జయభేరి - రూపకం; 7.30 త్యాగయ్య - సంక్షిప్త శబ్దచిత్రం; 9.00 అం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 సాహిత్యనందిని; 10.00 వి. బి. కవితధార; 10.30 అం; వా; 10.35 జన గణమన - ప్రసారసమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం-సుంగళ ధ్వని; 6.10 భక్తిరంజని; 6.40 అం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి 6.55 హితవచనం; 7.00 తె. వా; 7.15 గాంధీ మార్గము; 7.40 విరామ సంగీతం; 7.45 శాస్త్రీయ సంగీత; 8.00 అం. వా; 8.15 హిం. వా; 8.30 తె. వా; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కా. కార్యక్రమం; 1.00 వి. రిలే; 1.30 అం. వా; 1.40 చిత్రగీతము. 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన, 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం; 5.50 పద్య పఠనం; 6.00 అం. వా; 6.05 ప్రాం. వా; 6.15 ప్రాం. వా. ఉర్దూ; (హైదరాబాద్ - కడపలు మాత్రమే) 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7.00 తె. వా; 7.15 జయభేరి-రూపకం; 7.30 త్యాగయ్య-సంక్షిప్త శబ్దచిత్రం; 9.00 అం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 సాహిత్యనందిని; 10.0 కె. చంద్రమౌళి; 10.30 అం. వా; 10.35 హిం. వా; 10.40 జన గణ మన ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై)

సా॥ 5.30 నుండి రాత్రి 10.40 వరకు శనివారములు మాత్రం

సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.5 మీ. (930 కిలో సై.)

సా॥ 5.30 నుండి రా॥ 11.40 వరకు

హైద్రాబాద్ - (బి)

283 మీ (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 సుయతీముఖాత్కార్; 2.10 ఉ. వా; 2.20 ప్రాదేశిక సంగీత; 2.30 బయాల్; 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 బయాల్; 8.45 ప్రజల నేయాలు; 9.00 హిందీలో కార్యక్రమం; 9.15 ఉ. వా; 9.30 ఉర్దూలో కార్యక్రమం; 10.00 ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానం; 6.40 అం. వా; 6.45 సు. ఎ. వలె; 7.00 తె. వా; 7.15 సంగీత పాఠము; 7.30 నాదస్వరం; 8.00 అం. వా; 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.55 సు. ఎ. వలె; 1.00 ఆంగ్లం; 1.30 అం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

(3.30 నుండి 6.40 వరకు 60.98 మీ. గూడా)

సాయంత్రం: 5.30 ఆంగ్లం; 6.00 అం. వా; 6.15 సు. ఎ వలె; 6.15 విరామ సంగీతం; 6.20 స్థానిక ప్రకటనలు; 6.45 సు. ఎ. వలె; 7.00 తె. వా; 7.15 జయభేరి - రూపకం; 7.30 గీతమాలిక; 8.00 ఆంగ్లం; 8.15 మధుర గీతం; 8.30 సు. ఎ. వలె; 8.45 శాస్త్రీయ సంగీతం. 9.00 అం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 ఆంగ్లం; 10.00 అం. వా; 10.15 జనగణ మన. ప్రసార సమాప్తి.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు ఎన్నికలు జరగడానికి కారణాలు

మే 6 వ తేదీన రాష్ట్రపతి ఎన్నికలు జరుగుతాయి. అదే రోజు నూతన ఉపరాష్ట్రపతి కూడ ఎన్నుకోబడతాడు. రాష్ట్రపతిని పార్లమెంటు ఉభయసభలకు చెందిన సభ్యులూ రాష్ట్ర శాసనసభల సభ్యులూ కలిసి ఎన్నుకొంటారు. ఉప రాష్ట్రపతిని పార్లమెంటు సభ్యులు మాత్రమే ఎన్నుకొంటారు. ఇవి ప్రత్యక్ష ఎన్నికలు కావని వేరే చెప్పనవసరము లేదు.

రాష్ట్రపతి ఎన్నిక విషయంలో మొట్టమొదటిసారి దేశవ్యాప్తమైన ఆసక్తి వ్యక్తమయింది. పెద్ద వివాదమూ చెలరేగుతున్నది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇందుకు ఆస్కారమున్నదనిపించిన కారణమేమీ లేదు. ఎన్నికలంటే ప్రేమిత దృక్పథాలు, అభిప్రాయాలు వ్యక్తీకరించడమే గదా పరి. అయితే ఈసారి రాష్ట్రపతి ఎన్నికలలో కేవలభిన్న దృక్పథాల వ్యక్తీకరణకు మించిన విశేష మొకటిపుంది.

నూతన రాష్ట్రపతిగా ఎవరుండాలి? ఎవరు ఉండకూడదు అనే చర్చల్లో కృతమైన రాద్ధాంతాలు. సమన్వయ పక్షపాలు పట్టించే విషయాలు ప్రవేశపెట్టడం జరిగింది. రాష్ట్రపతి పదవికి తమ అభ్యర్థిని ప్రకటించిన ప్రతిపక్షాల వైఖరిని పరోక్షసారి స్పష్టీకరించడం అవసరం. ఎందుకంటే, కాంగ్రెస్ నాయకులు, మరికొందరు ఎన్నికలలో ఇమిడిపున్న వాస్తవ సమస్యలను మరుగుపరచడానికి ప్రయత్నిస్తున్నారు.

ఈ సందర్భంలో మనం గుర్తుంచుకోవలసిన మొట్టమొదటి విషయ మేమిటంటే 1967కు, 1952, 1957, 1962 సంవత్సరాలతో పోలికే లేదు. అప్పుడు కాంగ్రెస్‌కు ఎంత పెద్దమెజారిటీ పుండేదంటే ఆ పార్టీ రాష్ట్రపతి పదవికి ఒక అభ్యర్థిని నిర్ణయించడంతో సమస్య ముగిసేది. 1952లో ప్రతిపక్షాలుతమ అభ్యర్థిని పోటీ పెట్టినా అది కేవలం లాంఛనానికి మాత్రమే.

కాని ఇప్పుడు పరిస్థితి మారింది. సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ సంపాదించిన ఓట్లు 40 శాతంకూడా లేవు. కాని అంత సన్నముష్టైన విషయమేమంటే రాష్ట్రపతి ఎన్నికలో పాల్గొనే ఒక ముఖ్యవిభాగమైన రాష్ట్ర శాసనసభలలో కాంగ్రెస్ తన కున్న మెజారిటీ కోల్పోయింది.

ఈ విభాగంలో ప్రతిపక్షాల కన్నిటికీ కలిసి కాంగ్రెస్‌కన్న ఎక్కువ ఓటున్నాయి.

అంతేకాదు, భారత యూనియన్‌లో గల 16 రాష్ట్రాలలో ఎనిమిదింటిలో ప్రతిపక్షాలు అధికారంలో వున్నాయి. కనీసం అయిదు కాంగ్రెసేతర ముఖ్యమంత్రులు ప్రతిపక్షాల అభ్యర్థియైన కోకా సుబ్బారావు నామినేషన్ స్వతంత్రపై సంతకాలు చేశారు. వీరిలో కేరళ కోట్టాయం జనాభా కలిగిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగూడా వున్నారు. 50 కోట్ల భారతీయులలో 30 కోట్లమంది కాంగ్రెసేతర పక్షాల పాలనలోవున్న రాష్ట్రాలలో నివసిస్తున్నారనే విషయం ఉపేక్షింపరాదు.

మనది ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థ అంటున్నాము. రాష్ట్రాలలోను కేంద్రంలోను కాంగ్రెస్ ఏకఛత్ర పరిపాలన సాగించే బట్టుడు మనదేశం ఒక ఫెడరేషన్ అనే విషయం మరుగునపడిపోయింది.

రాజ్యాంగ వ్యవస్థయొక్క ఫెడరల్ లక్షణాలు సక్రమంగా అమలుజరగకుంటే రాజ్యాంగ వ్యవస్థకే ప్రమాద మేర్పడుతుంది.

రాష్ట్రపతి ఏక కేంద్ర రాజ్యవ్యవస్థకు గాక ఫెడరేషన్‌కు అధ్యక్షుడుగా, ఆనడ్గాన్ని నిర్వర్తించవలసి వుంటుంది. ఇటీవల సార్వత్రిక ఎన్నికల తర్వాత ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యమేర్పడింది..

రాష్ట్రపతిని ఎన్నుకొనే పార్లమెంటు విభాగంలో కాంగ్రెసు మెజారిటీ స్వల్పమైనది. కొన్ని సభలలో కాంగ్రెసుకుగల మెజారిటీ 40 శాతన్న తక్కువే. ప్రతిపక్షాల సహకారం లేకుండా రాజ్యాంగ చట్టాన్ని సవరించడానికి కాంగ్రెస్ మెజారిటీ చాలదని గుర్తించడం అవసరం. అయితే రాజ్యసభలో కాంగ్రెస్‌కు పెద్ద మెజారిటీవుంది. కాంగ్రెస్‌సభ్యులు 159 మంది కాగా ప్రతిపక్ష సభ్యులు 75 మందే వున్నారు.

అయితే ఒక కోటాపద్ధతిలోను నిర్ణీత నిష్పత్తి ప్రాతిపదికపైన రాష్ట్ర శాసనసభలచే ఎన్నుకోబడే రాజ్యసభ కొత్తగా ఏర్పడిన రాష్ట్ర శాసనసభలలోని వాస్తవ పరిస్థితిని ప్రతిబింబించడం లేదు. ఉదాహరణకుగా నాడు కొత్తగా రాజ్యసభను ఏర్పరిస్తే అందులో కూడా కాంగ్రెస్‌కు మెజారిటీ వుండదు.

ఇతర సంస్థలపై ఆధారపడివున్నా వాటికి సంబంధం లేకుండా బతికే విధేయత ప్రతిపత్తిని మన రాజ్యాంగ చట్టం రాజ్యసభకు ఇస్తున్నది.

రాజ్యసభను ఎన్నుకొనే రాష్ట్ర శాసనసభలలో కాంగ్రెస్ మెజారిటీ కోల్పోయిన, రాజ్యసభలో మాత్రం కాంగ్రెసు పెద్ద మెజారిటీవుండడంలోని వైపరీత్యం, పరస్పర విరుద్ధం మన రాజ్యాంగంలోని లోపం.

ఈ రాజ్యసభలో వున్న ఈ మెజారిటీపై ఆధారపడి కాంగ్రెస్‌పార్టీ, శాసన సభలలో అనుకున్న లోటును భర్తీచేసుకొని రాష్ట్రపతి ఎన్నికల్లో గట్టెక్కడానికి ప్రయత్నిస్తున్నది. ఇది మనరాజ్యాంగ వ్యవస్థనుగాని, రాష్ట్రపతి ఎన్నికయ్యే వ్యక్తికిగాని ప్రతిష్ఠాకరంకాదు. వీటివల్ల పెడరల్ రాజ్యాంగ సూత్రాలే మారిపోతున్నాయి.

ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ నాయకత్వం మూడవ రాష్ట్రపతి ఎన్నికల విషయంలో ప్రతిపక్షాలతో తప్పులు జరిగి వీరాభిప్రాయానికి కృషిచేసి వుండవలసింది. కాని అది జరగలేదు.

కాంగ్రెస్‌కు ప్రతిపక్షాలకు మధ్య ఈ సమస్యపై సమరిసేందుకు ఒప్పందం కుదిరితే అవసరం లేగడలేకపోలేదు. కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి పదవులకు తన అభ్యర్థులనుప్రకటించిన తరువాతకూడా ప్రతిపక్షాలు ఇప్పటికీ కూడా ఏకాభిప్రాయం కోసం కాంగ్రెస్‌తో చర్చించడానికి తాము సిద్ధంగా వున్నామని ప్రకటించాయి.

దీనికి ప్రధానమంత్రి వచ్చిన సమాధానమిటంటే: ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బలపరచవలసిందిగా ఆమె శ్రీ మసానీకి లేఖ వ్రాసింది. అదెకాని పక్షే కాంగ్రెస్ నాయకులుగాని చర్చలకై ప్రతిపక్షాల నాయకులను ఆహ్వానించలేదు. నేను పార్లమెంటులోవున్న ప్రతిపక్షాలు యూనియన్‌లోని సగం రాష్ట్రాలలో పరిపాలన సాగిస్తున్నప్పటికీ వాటిపట్ల కాంగ్రెస్ అవలంబించిన వైఖరి ఇదీ.

మరో విషయం. గతంలో కాంగ్రెసు ఉపరాష్ట్ర ఎవరికి పదవీరక్షణాలుపార్టీవ్యక్తిని నిలబెట్టలేదు. కాని ఈ సారి కాంగ్రెస్ ఆ సంప్రదాయానికి కూడా తిలోదకాలిచ్చి వృద్ధకాంగ్రెస్ నాయకుడూ, మాజీ కాంగ్రెస్ మంత్రి ప్రస్తుతం ఒక రాష్ట్ర గవర్నరూ అయిన శ్రీవి.వి. గిరిని ఈ పదవికి నిలిపింది.

రాష్ట్రపతిగా శ్రీ జాకీర్‌హుసేన్‌కు ఉపరాష్ట్రపతిగా శ్రీ కోకా సుబ్బారావును ఏకగ్రీవంగా ఎన్నుకొనడానికే మాటనను కూడ కాంగ్రెస్ అధ్యక్షుడు, ముఖ్యార్థి, పాటిల్, చావన్ మొదలగువారు తోసిపుచ్చారు. తాము నిర్ణయించిన అభ్యర్థి ఓడిపోతే వచ్చే పరిణామాలను గురించిన భయంతో, ప్రతిపక్షాలతో ఒప్పందానికిరాలేనే శ్రీమతి ఇందిరా గాంధీ అభిప్రాయాన్ని వారు నిరాకరించారు.

ఈ విధంగా ఏకాభిప్రాయ సాధన ప్రయత్నాలు విచ్ఛిన్నం చేయబడ్డాయి.

అందువల్ల ఈరోజు ఈ పదవులకు పోటీ జరుగుతున్నదంటే అందుకు కారణం కాంగ్రెస్ నాయకత్వం అవలంబించిన అహంకార వైఖరి, ప్రతిపక్షాలపట్లనే కాక, దేశ ప్రయోజనాల పట్ల వారికి గల అస్పష్ట భావం, వారి ముఠా తగవులు.

అసలు సమస్య

ఈ సందర్భంలో కాంగ్రెస్‌పార్టీ మత ప్రసక్తి తేవడం అసలు సమస్యను పక్కదారులు పట్టించడానికే. ఈ ఎన్నికలలో అసలు సమస్య కాంగ్రెస్‌పార్టీ ఈ ఉన్నత పదవికి ఏకగ్రీవంగా అభ్యర్థిని నిర్ణయించడమా లేక ప్రతిపక్షాలతో సహకారదనలు జరిపి అందరి అంగీకారంతో వ్యక్తిని నిర్ణయించడమా అనేది. అంతేకాదు ఏక కేంద్ర రాజ్యవ్యవస్థ సంప్రదాయాలా, లేక ప్రజాస్వామిక ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థ సంప్రదాయాలా - ఏవి మనకు అనుసరణీయమన్న సమస్య ఇందులో ఇమిడి వున్నది.

ఎన్నికల ఫలితం ఎలా వున్నప్పటికీ ప్రతిపక్షాలు ఇప్పటికే నైతికంగా విజయం పొందాయి. ప్రతిపక్షాలు ఏకగ్రీవంగా నిర్ణయించిన వ్యక్తి భారతదేశ ప్రధాన న్యాయమూర్తి వంటి ఉన్నత పదవికి రాజీనామా ఇచ్చి రాష్ట్రపతి పదవికి పోటీ చేయడానికి అంగీకరించడంవల్ల ప్రతిపక్షాల ప్రతిపత్తి, అధికారం, ప్రతిష్ఠ బ్రహ్మాండంగా పెరిగిందనేది నిస్సందేహం.

కొంతమంది కాంగ్రెస్‌వాదులు, కొందరు న్యాయవాదులు శ్రీ సుబ్బారావు అభ్యర్థిత్వాన్ని రాజకీయ కారణాల మిషతో విమర్శిస్తున్నారు. శ్రీ సుబ్బారావు అభివృద్ధి నిరోధకమైన రాజకీయ శక్తులకు కలవారని వీరివాదం. ఆయన కోర్టులో ఇచ్చిన కొన్ని తీర్పులను ఇందుకు ఉదాహరణగా ఉటంకిస్తున్నారు. తమ వాదనకు వ్యతిరేకమైన ఆయన ఇతర తీర్పులను విమర్శకుపయోగిస్తున్నారు. ఇది నీతి కాదు, న్యాయమూ కాదు.

శ్రీ సుబ్బారావు ప్రతిపక్ష పార్టీల అభ్యర్థి. ఆయన్ను బలపరుస్తున్న పార్టీలలో అత్యధికభాగం ప్రజాతంత్ర ప్రతిపక్ష పార్టీలైన, కమ్యూనిస్టుపార్టీ, హార్డ్‌కోర్ పార్టీ, యస్. యస్. పి, పి, యస్. పి. మొదలగుపార్టీలు ఈ పార్టీల రాజకీయాలేమిటో శ్రీ సుబ్బారావుకు తెలియనిదికాదు. వీరి ఆహ్వానానికీ, నామినేషన్‌కూ ఆయన అంగీకరించడంలోనే ఆయనపై కొన్ని రాజకీయ, నైతిక బాధ్యతలు పడుతున్నాయి. ఈ విషయమూ ఆయనకు తెలియనిదికాదు.

స్వతంత్రపార్టీ, జనసంఘం సంగతి ఏమిటని కొందరు అడుగుతున్నారు. ఈ పార్టీలు లేకుండా జాతి ఏకాభిప్రాయాన్ని గురించి కాని, కనీసం ప్రతిపక్షాల ఏకాభిప్రాయాన్ని గురించి కాని మా భావాలు సరిపోయేవి కావు. ఏకాభిప్రాయం అవసరమని చిత్తశుద్ధితో చెప్పినా ప్రతిపక్షాలన్నీ ఒకే అభ్యర్థిని ప్రతిపాదించుటకు అంగీకరించినందుకు వాటిని ప్రశంసించాలి. ఈ సమస్యపై ప్రతిపక్షాలన్ని ఒప్పందానికి రావడం చిన్న విషయం కాదు.

శ్రీ సుబ్బారావును గురించి ఎవరి అంచనాలు వారు చేసుకోవడానికి మా అభ్యంతరం లేదు. వారుతమఅభిప్రాయాలను వరుసకోవలసిందిగా మేమెవరికీ చెప్పలేదు. కాని కొన్ని ప్రధాన విషయాలను వారు గుర్తుంచుకోవడం అవసరం. అందులో నిష్పాక్షికంగాను, సహేతుకంగానూ ఉండాలి.

జాతి ఏకాభిప్రాయంకాని, కనీసం ప్రతిపక్షాల సభ్య సమర్థనను పొందకపోతే, ఏ ఒక్క పార్టీ ప్రత్యేక దృక్పథం అభిప్రాయాల ప్రాతిపదికపై పోటీచేయడం హర్షణీయం కాదు. ఇలాంటి విషయంలో ఏకాభిప్రాయానికి రాలేకపోయినప్పుడు, పరస్పర సర్దుబాట్లు జరపడం మేలన్నమాటలు అయితే ఇవి కొన్ని బ్రాకెటులో వ్రాయకపోయి, బట్టపై వుండాలి. ఏటిక్కడుదేవస్సవది మాటికీ మారుపాట్లు జరగవు.

అందుచే ఒక ఉన్నత పదవికి పరిష్కారక మార్గాన్ని కనుగొనాలి. ప్రతిపక్షాలను సంప్రదించినంత వరకు ఈ ఉన్నత పదవులకు శ్రీ సుబ్బారావు, ప్రొఫెసర్ హుమీబ్‌లను అభ్యర్థులుగా నిర్ణయించడంలో ఉన్నదే పరిష్కారమార్గాన్ని కనుగొన్నారు. అధికారపార్టీకి అంగీకారయోగ్యంకాక పోయినంతమాత్రాన దీని అర్థరహితంగా కాజాలదు.

రాష్ట్రపతి విధులు

రాష్ట్రపతి విధులను గురించి మా అభిప్రాయాలు అందరికీ తెలిసినవే. రాష్ట్రపతి రాజ్యవ్యవస్థకు రాజ్యాంగ బద్ధ అధినేత మంత్రివర్గ సలహాలను అనుసరించే వ్యవహరించాలని రాజ్యాంగ చట్టం నిర్దేశిస్తున్నది. ఏ సందర్భంలో నూ, ఏ పద్ధతిగానూ అయన పార్లమెంటు అధికారాన్ని తోసిరాజనరాదు. పార్లమెంటుఆమోదాన్నుతొలగించవచ్చు. ఆయనపై విచారణ జరిపి శిక్షించవచ్చు. రాజ్యాంగచట్టంలో విషయంస్పష్టంగా పేర్కొంటున్నది.

అయితే రాజ్యాంగ చట్టాన్ని రక్షించడం మాత్రం అయన విధి. ప్రజాస్వామ్య సూత్రాలను అంతగా నిలబడటంగా, రాజ్యాంగ చట్టాన్ని రక్షించడం ఎవ్వరికీ సాధ్యంకాదు. కాంగ్రెస్ ప్రభుత్వం లోగడ అనేక అన్యాయాలు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ చట్టాన్ని ఖాతరు చేయనంతగా పోతే రాష్ట్రపతి నైతికంగా తనకుగల అధికారాన్ని ఉపయోగించాలి. అవసరమైతే రాజీనామా ఇవ్వాలి.

ఏ పరిస్థితిలోనూ రాష్ట్రపతి పార్లమెంటుకు బాధ్యత వహిస్తున్న మంత్రి వర్గ విషయాలను చేపట్టరాదు. ఇక ఆయన పార్లమెంటుకు ధిక్కరించే సమస్యేలేదు. ఎందుకంటే అది ప్రజాస్వామిక విరుద్ధంగా అధికారాలు స్వగతంచేసుకొనడమే అవుతుంది తాను ఎన్నికయితే, రాజ్యాంగం నిర్దేశించిన విధంగా తన ధర్మాలకు నిర్వహిస్తానని శ్రీ సుబ్బారావు ప్రకటించడంవల్ల మంచి పని చేశారు. ఆయన చెప్పిన మాటలను నమ్ముదాం

రాష్ట్రపతి రాజ్యాంగంచట్ట రక్షణకై కనీసం తన నైతిక అధికారాన్ని కూడా వినియోగించక పోవడమే ఇంతవరకు మనకు ఎదురవుతున్న చిక్కు. సంధ్యవ్యక్తిత్వంవున్నప్పటికీ, శ్రీరాధాకృష్ణకాలంలో ఇదే జరిగింది. ఆయన రాష్ట్రపతిగావున్న స్పష్టమే కాంగ్రెసు ప్రభుత్వం అతి ఘోరమైన నేరాలు చేసింది.

దేశరక్షణ నిబంధనలు, యాక్టులు తగ్గింపు, అమెరికాకు దాసోహమనే జాతీయ వ్యతిరేక చర్యలు. 1965 లో ఎన్నికయిన కేరళ శాసనసభ రద్దు - ఇలాఎన్నెన్నో ఉదాహరణలు పేర్కొనవచ్చు. కాంగ్రెస్ప్రభుత్వం ఇంతటి ఘోరాపరాధాలకు ఒడిగడుతుంటే శ్రీ రాధాకృష్ణ వీటిని నిరసించడమూ లేక తన పదవికి రాజీనామా ఇవ్వడమా చేయకుండా వీటన్నిటికీ అమోదముద్ర వేశారు.

శ్రీ జాకీర్ హుసేన్ బలహీనత

శ్రీ రాధాకృష్ణలాంటి వ్యక్తే తనచిత్తశుద్ధి ధర్మ నిర్వహణలో ఇంత ఘోరంగా విఫలమైతే కాంగ్రెస్ నిలబెట్టిన కొత్త అభ్యర్థి ఏలా మారి చేస్తాడని సమ్మతించటానికి వాస్తవంలో కాంగ్రెస్ నాయకులు అయిష్టం ఈ పదవికి నిలబెట్టడానికి కారణం తమ నిర్ణయాన్ని వ్యతిరేకించగల ధైర్యం ఆయనకు లేదని వారు నమ్ముతూవుండటమే. డాక్టర్ జాకీర్ హుసేన్ వ్యక్తిగతంగా మంచివాడే కావచ్చు. కాని ఈ సందర్భంలో సంచితనం ప్రదానకేపలంకాదు. దేశ రాజ్యాంగంలోని అత్యున్నత స్థానాన్ని గురించిమనం చర్చిస్తున్నాము.

లేక శ్రీ సుబ్బారావు ఈ పదవికి ఎన్నికైతే ఆ పదవి వెనుక కనీసం ప్రతిపక్షాల ఏకాభిప్రాయమైనా వ్యక్తీకరిస్తుంది. రాష్ట్రపతి పదవిని ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఏకీభవించగా సాధనంగానూ పదవికి ఇది పెద్ద అవరోధంగా వుంటుంది. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన వ్యక్తి అభ్యర్థుడైన సమ్మతి. అధ్యక్షుని విధులు రాజ్యాంగ, రాజకీయ రంగాలలో విస్తృతమైన జాతీయ లక్షణాలను సంతరించుకొంటుంది. కాంగ్రెస్ ఏకపక్షంగా పోటీ పెట్టిన అభ్యర్థి విషయంలో ఇలా జరుగుతుందనుకోగలమా?

ఇక న్యాయమూర్తిగా శ్రీ సుబ్బారావు పెలిబుచ్చిన అభిప్రాయాల విషయంపై నొక్కివక్కాణించవలసిన అవసరం లేదు. మొదటివిషయం, న్యాయమూర్తి విధి. అంటే సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి అయినా సరే-శాసనాలు చేయడం కాదు; వాటిని వ్యాఖ్యానించడం. శాసనాలు చేసే అధికారం పార్లమెంటే రాష్ట్రశాసనసభలదీ.

న్యాయమూర్తి చేసేవ్యాఖ్య ఏదైనా పరిగా లేకుండేనోలేక, దేశపురోగతికి అవరోధంగా వుండేనో అయితే సంబంధించిన శాసనసంస్థలు శాసనాలను సవరించవచ్చు. అది లోగడ అనేక సందర్భాలలో జరిగింది కూడా శ్రీ సుబ్బారావు రాష్ట్రపతి అయినప్పుడు తన వ్యాఖ్యానాలను మనపై రుద్దే అధికారం కూడా ఆయనకు వుండదు. న్యాయశాస్త్ర రీత్యా అనుమానం వచ్చినప్పుడు ఆయన సైతం సుప్రీంకోర్టుకు వెళ్ళవలసిందే.

కాబట్టి, రాష్ట్రపతి పదవికి శ్రీ సుబ్బారావు అర్హతలనుగురించిఆలోచించేటప్పుడు న్యాయశాస్త్ర సంబంధమైన ఆయన అభిప్రాయాలను గురించి మనం ప్రత్యేకించి ఆలోచించము. ఆయన వ్యక్తిగత నిజాయితీని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపట్ల ఆయనకుగల భక్తి శ్రద్ధలను-వీటిని గురించి ఆలోచిస్తాము మన రాజ్యాంగచట్టమే వ్యక్తిగత ఆస్తిని తలపై పెట్టుకొన్నది. అసలు చిక్కు అక్కడేవుంది.

కాబట్టి అనస్థవుగా, అభివృద్ధి నిరోధకుడుగా వెల్లడి అయిన వ్యక్తిని మేము ఈ పదవికి ఎంపిక చేశామని తుజువయితే తన్ను మా నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కొందరు తెస్తున్న వాదనలు అసందర్భ సమంనవి. మేము న్యాయమూర్తి పదవికో, లేక ప్రధానమంత్రి పదవికో అభ్యర్థిని నిర్ణయించడంలేదు. రాజ్యాంగబద్ధ రాష్ట్రపతి పదవికి ఒక ఇండిపెండెంటును అభ్యర్థిగా నిర్ణయించాము.

రాష్ట్రపతి స్థానం

మన రాజ్యాంగవ్యవస్థలో ఆయన స్థానం ప్రధానంగా బ్రిటన్‌లో రాజుగారి స్థానమే. అయితే రాష్ట్రపతి తన నైతిక అధికారాన్ని ఉపయోగించాలి ప్రజల ప్రయోజనాలను పరిరక్షించి జాగ్రత్తగా గుర్తించి, తన పదవిని నిర్వహించాలి. అయన బ్రిటిష్ రాజులాగా వంశపారంపర్యగా వచ్చినదికాక, ఎన్నికల ద్వారా (అని ఎరోకంగా జరిగినా) పదవిని అధిష్ఠిస్తున్నాడు.

శ్రీ సుబ్బారావు రాష్ట్రపతి పదవికి ఎన్నికయితే అది నియంతృత్వానికో లేక తప్పుల్యమైనదానికో దారి తీస్తుందని కొందరు గాభరా పుట్టిస్తున్నారు. మరికొందరు సుబ్బారావు స్వతంత్రవాది పనిషి అని అంటున్నారు. కమ్యూనిస్టులు ఇతర వామపక్ష పార్టీలవారు స్వతంత్రవాది కోసం పట్టుకొని పోరాడుతున్నారని నిందిస్తున్నారు.

కమ్యూనిస్టులు మనానీని తమ నాయకుడుగా చేసుకొన్నారని కొందరు కాంగ్రెసుయం. పి. లు ఎత్తిచూపుతున్నారు.

ఇదంతా చిత్తాపాటి వాదనలు. మన పార్లమెంటు ఆత్మహత్య చేసుకోదలచుకుంటే తప్ప, ఎవ్వరు మనశాతిపై నియంత్రణ చెయ్యలేరు. ఇలాంటి బూచిబుచ్చాలు పెట్టి దేవరగొట్టేవారికి మన ప్రజలపై ఏ మాత్రమూ విశ్వాసమున్నట్లు కనిపించదు. ఎన్నికలలో కాంగ్రెసును బీటీ సుస్తుచేసిన ప్రజాస్థాయి మైన ప్రజాపక్షాలను గూర్చి వారు అన్యాయే మరచిపోతున్నట్టుంది. ఏ పార్టీతోనూ తనకు సంబంధంలేదని శ్రీ సుబ్బారావు బలమార్గం స్పష్టం చేసినప్పటికీ అనుసరణ పార్టీముద్ర వేయడం అన్యాయం. అక్రమం.

స్వతంత్రపార్టీ తోకబట్టుకొని పోతున్నాడని మాపై అవివేకమైన ఆరోపణలు చేసే వీరే కాంగ్రెసు నాయకులు ప్రతిపక్షాలకు చేసిన అవమానాన్ని దిగమింగి కాంగ్రెసు అభ్యర్థులకు ఓటు చేయవలసిందిగా కోరడం గమనార్హం. అభ్యర్థనతాత్తు ఇటువంటి చాకిరాలు ప్రదానాని ప్రతిపక్షాలు, ప్రజలు మోసపోవడంలేదు.

శ్రీ సుబ్బారావును బలపరుస్తున్న ప్రతిపక్షాలలోనదే మరొక పార్టీని అనుసరించడం లేదు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటు చేసిన 60 శాతంలోని ప్రజల తరపున వారు సమైక్యంగా పనిచేస్తున్నారు.

మన్నో శీఘ్రమైన విభేదాలు సున్నప్పటికీ కొన్ని సూత్రాలను రాజ్యాంగ సూత్రాలను సుస్థానితం చేయడానికై వారు ఈ ప్రత్యేక సమస్యపై కలిసి పనిచేస్తున్నారు.

కాంగ్రెస్‌కూడా తాను కూర్చున్న కొంత దిగివచ్చి ఈ రెండు ఉన్నత పదవుల విషయాలలో ఏకాభిప్రాయాన్ని రూపొందించడానికై ప్రతిపక్షాలతో సహకరించివుండే అని సంతోషించి వుండేది.

ఇప్పుడు ప్రజల పనస్థితికి అనుగుణంగాను, జాతీయ దృక్పథంతోను ప్రజా ప్రతినిధులు ఈ సమస్యపై తమ తీర్పు చెప్పవలసివుంది.

ప్రతి పక్ష పార్టీలు ప్రతి పాదించిన శ్రీ కోకా సుబ్బారావును ప్రొఫెసర్ హుమీబ్‌ను మన అందరి అండదండలతో అభ్యర్థులనే విషయంలో ఎట్టి సందేహంలేదు.

రాజధానిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయోద్యోగ సంఘాల నాటక పోటీలు

హైదరాబాద్ ఏప్రిల్ 27

హైదరాబాదులోని కేంద్రరాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల నాటకాల పోటీలు ఏప్రిల్ 17, 18, 20, 21 తేదీలలో రవీంద్ర భారతిలో ఎకౌంటెంట్ జనరల్ ఆఫీసులోని తెలుగు నాటక సమితి అధ్వర్యంలో సంస్థ పదియవ వార్షికోత్సవ సందర్భమున జరిగినవి. ఈ పోటీలలో 18 నాటికలు ప్రదర్శింపబడినవి.

నాలుగు రోజులు జరిగిన ఈ కార్యక్రమాలకు ఎకౌంటెంట్ జనరల్ శ్రీ పి. ఆర్. కాశే అధ్యక్షత వహించారు. తెలుగు నాటక సమితి అధ్యక్షులు శ్రీ యం. హనుమంతరావు అతిథులను, పోటీలలో పాల్గొనిన వారికి స్వాగతం చెప్పారు. సమితి కార్యదర్శి శ్ర

వ్యవసాయ కార్మిక మహాసభ సన్నాహాలు త్వరితగతిని పూర్తిచేయండి

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి నిర్ణయాల అమలుకు జిల్లా తాలూకా సభ్యులు ప్రత్యక్ష నాయకత్వం వహించాల్సిన అవశ్యకత

ఏప్రిల్ 2 నుండి 8 వరకు హైదరాబాద్‌లో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం జరిగినది. ఆ సమావేశంలో ఎన్నికల సమీక్ష మొదలగు నిర్దేశకలపై చర్చ ముగిసిన తరువాత వార్షిక తీసుకొని పని చేయవలసిన కర్తవ్యాలపై నిర్ణయాలు జరిగాయి. అయితే వెంటనే పార్టీ పేరున్నిటిపైనా ఒకేరాష్ట్ర కేంద్రీకరించి పనిచేయటం సాధ్యకాదు. అందువలన అత్యవసరమైన వార్షి నిర్మాణము అందులో ముఖ్యంగా శాఖ నిర్మాణము. వ్యవసాయ కార్మిక రంగము పైన పార్టీ అంతా తక్షణం కేంద్రీకరించి పనిచేయాలని నిర్ణయించబడినది. అంతేగాక నాయకత్వం కార్యక్రమములో పాల్గొని ప్రత్యక్ష నాయకత్వం వహించి నడుపాలని కూడా రాష్ట్రసమితి నిర్ణయించినది.

సమావేశం జరిగి ఈ నాటికి సుమారు ఒక నెల అయినది, ఈ నెలలో పని రాష్ట్రసమితి ఈ తక్షణ నిర్ణయాలను, ప్రత్యక్ష నాయకత్వము వహించి, ఎంతవరకు మనము అమలు జరిపాము?

ఇంతవరకు అందిన సమాచారాన్ని బట్టి చాలావరకు జిల్లా సమితి సమావేశాలు జరిగాయి. ఆ సమావేశాలలో రాష్ట్ర సమితి నిర్ణయాలను అమలు జరపటానికి కార్యక్రమాలు తీసుకున్నారు. ఉత్సాహ వాతావరణంలోనే సమావేశాలు జరిగాయి.

ప్రత్యక్షనాయకత్వము

తర్వాత తాలూకా సమితి సమావేశాలు. ఆ తర్వాత జిల్లాకు సమావేశాలు పోరణిలోనే కార్యక్రమము జరుగుతున్నట్లు కన్పిస్తున్నది. ఇంతవరకు రాష్ట్రస్థాయిలో సానికి తక్కువగానే తాలూకా సమితి సమావేశాలు జరిగినట్టుంటాయి! అసలు నెరుగా గ్రామస్థాయికి వెళ్ళటం, శాఖసత్యత్వ రుసుం వసూలు చేయటం, వ్యవసాయ కార్మికసంఘ సభ్యత్వాన్ని చేర్పించటం, వారి తక్షణ సమస్యలపై ప్రచారాన్ని సాగించటము యింతవరకు రాష్ట్ర, జిల్లా నాయకత్వాల పనివిధానములో చాలా తక్కువగా నున్నది.

పార్టీయంత్రాన్ని కదలించటము, నేరుగా వెళ్ళి గ్రామస్థాయిలో ప్రత్యక్ష నాయకత్వము వహించి పనిచేయటం అనే రెండు కర్తవ్యాలు ఒకదానికొకటి పోటీగాను, సరిగదా ఒకదానికొకటి పూరిస్తూ, బలాన్ని కలిగిస్తాయి.

అందరు కేంద్రీకరించాలి

అంటేగాదు. ఏ కొద్దిమందో ప్రత్యేక కార్యక్రమాలుపుంటే కాంగ్రెస్సు తప్ప తక్కిన అన్ని రంగాల్లో పని చేసే కామ్రేడ్సు అందరూ ప్రస్తుత ప్రత్యేక పరిస్థితులవలన వ్యవసాయ కార్మికరంగముపై కేంద్రీకరించి పనిచేయాలని. ప్రదేశ్ యిచ్చిన సభను జయప్రదం చేయటమే తీవ్రకృషి చేయాలనికూడా నొక్కివక్కాణించింది.

యువజన కామ్రేడ్స్ వ్యవసాయ కూలీ పనులకెళ్ళి సభ్యత్వాన్ని చేర్పించినప్పుడు అవస్థులలోపున్న యువకులు సమస్యలను ప్రత్యక్షంగానూ అర్థము చేసుకోటానికి తక్కువని అవకాశం లభిస్తుంది.

మహిళా కామ్రేడ్సు వ్యవసాయ కార్మిక మహిళా సమస్యలను తక్కువగా తెలుసుకోగలుగుతారు.

రైతు రంగములో పనిచేసే కామ్రేడ్సు కూలిరైతు బక్కరైతు మొదలగు అతి ముఖ్య సమస్యలను స్పష్టంగా అర్థముచేసుకోవచ్చు

గ్రామీణ ప్రజలను సమీకరించటానికి చొరవతో కార్మిక పక్షము నుండుచు రావలసిన కార్యక్రమము స్పష్టం చేసింది అంచేత కార్మిక నాయకులను గ్రామీణ ప్రజలను అర్థము చేసుకోటానికి అవకాశము లభిస్తుందికదా?

అందరు కలసి పనిచేసినప్పుడు వ్యవసాయ కార్మిక రంగానికి పూర్తి రావటమే గాక మొత్తము ఉద్యమం నడుపుటకు అర్థము చేసుకోటానికి తోడ్పడుతుంది.

మొత్తము మనరాష్ట్రం. జిల్లా సమితుల సభ్యులు 500 పైగానే వుంటారు.

వీరంతా ఇతర యిబ్బందులు లేకుండా వున్నప్పటికి ఈ నెలలో కనీసము రెండు గ్రామాలకు పోవటానికి సాధ్యము కాదా? అలాచేస్తే కనీసము పెద్ద గ్రామాలలో పార్టీ సభ్యత్వ రుసుము వసూలు, వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వాన్ని చేర్చి పడుము. వారి సమస్యలపై బహిరంగ సభ లేదా గ్రామ సమావేశం జరిపి కార్యక్రమాన్ని అమలుజరపటానికి అవకాశం కలిగేదికదా! మరియు తమరసమే పెద్ద గ్రామాలలో ఏమి జరిగిందా అంటే లేదనే సమాధానమే చెప్పవచ్చు!

మహాసభ సంతూరులో

ప్రదేశ్ మహాసభ సంతూరులో జరపటానికి నిర్ణయించి జరిగినది. 13 వందలకు పైగా ప్రతినిధులు, ప్రేక్షకులు హాజరు అవుతారని అంచనా. ఎర్ర జెండాలతో ప్రకాశవంతంగా జరగాలి. అన్ని జిల్లాలలో పాటు సభ్యత్వాన్ని చేర్చాలి. ప్రతి సభ్యులు ఎవరో ఒకరు ఆరుగురు సభ్యత్వాలు చొప్పున చేర్చటం మనకున్న ఈ మహా సభకున్న ఎక్కువగా చాలా తక్కువ.

అయినా ధైర్యముతో ఆ సమితి అంగీకరించి సందుకు పిల్లవాని సందవాలు.

మహాసభ సన్నాహక సంఘం

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సన్నాహక సంఘము 27 మంది సభ్యులున్నారు వీరు సమావేశము సరచు జయప్రదము చేయుటకు అనేక నిర్ణయాలు చేశారు. ఈ కామ్రేడ్సు ప్రధానంగా యీ రంగానికే బాధ్యత వహించే వారు కాన దీనిని అన్ని విధాల జయప్రదము చేయవలసిన ప్రత్యేక బాధ్యత వీరిమీద వున్నది చెప్పనక్కరలేదు

వెంటనే సభ్యత్వము చేర్పించాలని, తక్షణ సమస్యలపై ప్రచారాన్ని సాగించాలని, మహాసభను కావలసిన రిపోర్టులు ప్రత్యేక వ్యాసాలు, సమావేశాన్ని ఏప్రిల్ 21వ తేదీలోపల ప్రదేశ్ ఆఫీసుకు పంపాలని లోగడ నిర్ణయాలు తీసుకోవటం జరిగింది.

కాని ఎన్ని గ్రామాలకు వెళ్ళారు? ఎంత సభ్యత్వాన్ని చేర్పించారు? ఎన్ని సభలు జరిపారు? అనే విషయాలపై వెంటనే సమాచారం పంపాలి.

రాష్ట్రసమితి నిర్ణయాన్ని క్రమంగా వెంటనే అమలు జరగాలంటే పార్టీ నాయకత్వమేగాక పార్టీలోతా తక్షణం కదలాలి, అప్పుడే ప్రస్తుతం ప్రత్యేక ప్రాముఖ్యతగల మన ప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభ జయప్రదము చేయవలసిన ప్రత్యేక బాధ్యత వీరిమీద వున్నది చెప్పనక్కరలేదు

శ్రీ గుజ్జుల ఎల్లమందా రెడ్డి
[ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు]

సభను అన్నివిధాల జయప్రదము చేయగలము.

తక్షణం కదలాలి

మహాసభ ఇంకా సరిగా 10 రోజులే వున్నది ఈ పరిస్థితిలో పార్టీ అంతా కలసి పనిచేస్తేనేతప్ప మహాసభ జయప్రదమగదు అలా కదలితే మహాసభను జయప్రదము చేయగలశక్తి మన వారి వున్నది. ఏమాత్రము సందేహములేదు.

రాష్ట్రాలకు నెలవారీ చక్కెర కోటా తగ్గించే పరిస్థితి

కేంద్రమంత్రి వెల్లడి

హైదరాబాద్, మే 2

దేశంలో వివిధ రాష్ట్రాలలో చక్కెర ఉత్పత్తులు బాగా పడిపోయిన కారణంగా పలువిధ రాష్ట్రాలకు ఇచ్చే నెలవారీ చక్కెర కోటాలను తగ్గించడం జరుగవచ్చని కేంద్ర ఆహార వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ అన్నాసాహెబ్ షిండే నేడిక్కడ విలేకరులతో చెప్పారు

ఆంధ్రప్రదేశ్‌లో చక్కెర ఉత్పత్తి బాగా పడిపోవటంపట్ల ఆయన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో హెచ్చు రాబడి నిచ్చే పంటలను సాగులోకి తెచ్చే కార్యక్రమాలు అమలు జరగవున్న దృష్ట్యా ప్రైజ్ జన్ లెక్కలో గత సంవత్సరం ఇచ్చిన లక్ష 45 టన్నుల ఎగుమతి కోటాను ఈ ఏడు లక్ష 82 వేల టన్నులకు పెంచామని ఆయన అన్నారు.

కేంద్ర మంత్రి శ్రీ షిండే అంతకు ముందు రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి, పశుసంవర్ధక మంత్రి శ్రీ గురువమూర్తి, ప్రణాళిక మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి లోను వ్యవసాయశాఖ అధికారులతోనూ చర్చలు జరిపారు. ఆంధ్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రజ్ఞులతో కూడా ఆయన చర్చలు జరిపారు.

దేశంలో హెచ్చు రాబడి నిచ్చే పంటలను వేసే కార్యక్రమాలకి అధిక ప్రాధాన్యత యివ్వవలసిన అవసరం వున్నదని ఆయన చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ పథకాన్ని గత సంవత్సరం ప్రారంభించారని రాబోయే సంవత్సరాలలో 7 లక్షల 87 వేల ఎకరాలలోనూ, ఇరవైనాలుగు కాలంలో 3 లక్షల 80 వేల ఎకరాలలోనూ ఈ పథకాలు నిర్వహించబడ్డాయని చెప్పారు. మంచి ఫలితాలు వచ్చాయని, ఈ పథకాన్ని 67-68 సంవత్సరంలో 9 లక్షల ఎకరాలకు విస్తరించి, 9 లక్షల ఎకరాలకు రాబోయే సంవత్సరం వర్తింప జేయనున్నట్లు తెల్పారు. ఆంధ్రలో హెచ్చు రాబడినిచ్చే రకం నత్తనూనె పండించాలనియన్నారు. అయితే అవసరమైన మోతాదులో విత్తనాలు లభ్యంకావలసిన చోటా.

రాష్ట్రాలకి కేంద్రం సహాయం చేసే ఎరువుల కోటా, దేశంలో లభ్యమయ్యే ఎరువుల మొత్తంపై ఆధారపడి వుంటుందని అన్నారు.

ఉప్పుడి మార్కెట్ సభ్యత్వానికై తిరిగి బ్రిటన్‌చే దరఖాస్తు

లండన్, మే 2

యూరోపియన్ ఉప్పుడి మార్కెట్టులో సభ్యత్వానికై బ్రిటన్ తిరిగి దరఖాస్తు పెట్టుకొంటుందని ప్రధాని విల్సన్ నేడిక్కడ పార్లమెంటులో ప్రకటించారు. ఈ విషయంలో మంత్రివర్గం నిర్ణయం చేసిన కొద్ది గంటలకే ప్రధాని పార్లమెంటులో ప్రకటించారు.

కార్మిక మంత్రి ఇంటి ఎదుట కార్మిక ప్రదర్శన

హెచ్.ఎం.టి లో మెజారిటీ యూనియన్ గుర్తింపునకై

హైదరాబాద్ మే 2

హెచ్. ఎం. టి. ఫ్యాక్టరీలో అత్యధిక కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న హెచ్.ఎం.టి వర్కర్స్ అండ్‌స్టాఫ్ యూనియన్‌ను గుర్తించవలసిందిగా డి మాండ్ చేస్తూ నిన్న ఇక్కడ 15 వందల మందికి పైగా హెచ్ ఎంటి కార్మికులు ఉద్యోగులు సెక్రటేరియట్ నుండి రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ కొంతా లక్ష్మణ్ నివాస గృహంలోకి ఊరేగింపుగా వెళ్ళి విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

సెంట్రల్ నిర్ణయం ప్రకటించాలని కోరుతూ మంత్రికి విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

హెచ్. ఎం. టి వర్కర్స్ అండ్ స్టాఫ్ యూనియన్ అధ్యక్షులు శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి నాయకత్వాన యూనియన్ అధీన పరిధిలోనున్న రాష్ట్ర కార్మిక మంత్రిని కలుసుకొని, తమ యూనియన్ ఫ్యాక్టరీలో అత్యధిక సంఖ్యాక కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్నదని, అయినప్పటికీ మేనేజ్‌మెంటు కొద్దిమందికి ప్రాతినిధ్యం వహించే ఒక యూనియన్‌ను గుర్తిస్తూ ఎవరికీ తోచింది ప్రవర్తిస్తున్నదని వివరించారు ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం మే 1 వ నెలఖరు దినంగా ప్రకటించాలని కోరుతూ యూ యస్ ఏప్రిల్ 19 న లేఖ ద్వారా నివేదించినా, మేనేజ్‌మెంటు మే 1 న కేవలం దినంగా ప్రకటించలేదని తెల్పారు.

కార్మిక మంత్రి ప్రదర్శనలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, యూనియన్ గుర్తింపుకు సకల సర్వదా గైకొంటానని హామీ ఇచ్చారు యూనియన్ గుర్తింపు విషయంలో మేనేజ్‌మెంటువారి కార్యకలాపాలపై తీవ్ర విమర్శించేందుకు ఆయుధమివ్వకోవలసి హామీ ఇచ్చారు.

ప్రభుత్వ ఆదేశం ప్రకారం మరో రోజు పనిచేసే పరిస్థితి మే 1 న కేవలం దినంగా ప్రకటించవలసిన మేనేజ్‌మెంటు నిరాకరించటం చాల తీవ్ర విషయమని అన్నారు.

పులివెందుల తాలూకా పోతోటల రక్షణకు కృషి

శ్రీ ఈశ్వరరెడ్డి విజ్ఞప్తి

పులివెందుల, ఏప్రిల్ 29

వర్షాభావానికి గురైన కడపజిల్లా పులివెందుల తాలూకా తోటల రక్షణకు ప్రభుత్వం పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డికి, కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (ఎం పి.) క్రింది విధంగా సందేశం పంపించారు.

"కడపజిల్లా పులివెందుల తాలూకా వర్షాభావముచే రాష్ట్రంలో నీటి కొరత ఏర్పడి పండ్ల తరవికి అనేక వ్యయ ప్రయాసలకు లోనై పెంచి పోషింపబడిన వేల యేకరాల దీపిక తోటలు తీవ్ర ప్రమాదమును ఎదుర్కొంటున్నవి అంగారమ్మ గూడూరు, దువ్వేంటి కోరగుంట, పవర్చాపల్లె, బలపనూరు లింగాల, బోరవల్లి, ఇంటిపల్లె, లోపట్నూతల హిమవంతల్లపల్లి గ్రామాల్లోని వెయ్యి ఎకరాలకు పైగా దీపిచెట్లు పెట్టబడి వున్నవి. వీటి పరిధిలో నామాన్య జనాభా దర ప్రమాదము యేకరువు పదివేల మంగాయిలు ప్రకటించి చేయుచు. అంటె మొత్తము పదుల ఒక కోటి మామాయిలు అవుతుంది రైతులు తమ సర్వస్వమూ ఒడ్డి 50-60 అప్పులపాలు బాధపడి త్రవ్వారు. అప్పులు ప్రత్యేకులు శక్తిలేక సర్వస్వాలు కోల్పోయినారు. జిల్లా అధికారులు రైతులను ఏర్పడిన ఈ విపత్కర పరిస్థితిని సరిగా గ్రహించక తమ పరిధిలో పూర్తి సమాచారాన్ని సేకరించి ప్రభుత్వానికి అందించక పోవటం వలన ఈ తాలూకాలో ఇంకా అనేకం కలవు నిన్న, నేను నేనే కొన్ని గ్రామాల్లో పర్యటించి పరిస్థితిని స్వయంగా పరిశీలించినాను. బాధితులతోను చూచి రైతులతో సంప్రతించినాను తమ జీవిక సర్వస్వాన్ని దీపిచెట్లపై పెట్టి కొని వున్న రైతాంగము ఎటు దిక్కుతోచక అయోమయ పరిస్థితిలో వున్నారు.

